# UNNAT BHARAT ABHIYAN – MGNCRE Programme at Dravidian University on 29th November 2019

**గ్రామీణ అభివృద్ధికి తోడ్పడటం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత – ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య జి. లోకనాథ్ రెడ్డి**

కేంద్ర ప్రభుత్వం మానవ వనరుల అభివృద్ధి శాఖ గ్రామ స్వరాజ్య సాధన కోసం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఉన్నత భారత్ అభియాన్ కార్యాచరణ కోసం ఈరోజు ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఉన్నత భారత్ అభియాన్, కోఆర్డినేటర్ యశోద, జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డాక్టర్ చిన్నరెడ్డయ్య ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య జి లోకనాథ్ రెడ్డి గారు పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, ఉన్నత విద్యా సంస్థలన్నీ తమ విజ్ఞానాన్ని, అనుభవాన్ని, పరిశోధనల్ని గ్రామీణ అభివృద్ధి కోసం వినియోగించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ వికాసమే దేశ వికాసం అని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు పొందే ప్రతి ఒక్కరూ సమాజ అభివృద్ధికి ఏదో ఒక విధంగా దోహదపడాలని ఆయన కోరారు. ఇది తమందరి నైతిక బాధ్యత అని గుర్తు చేశారు. విశ్వవిద్యాలయ కుల సజీవులు ఆచార్య అనురాధ గారు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం పట్ల, జల వనరుల సంరక్షణ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వినూత్నమైన వ్యవసాయ పద్ధతుల్ని, ఇతర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తోటివారికి అందించాలని అన్నారు. ఉన్నత భారత్ అభియాన్ కోఆర్డినేటర్ డాక్టర్ యశోద ఉన్నత భారత్ అభియాన్ కార్యక్రమ లక్ష్యాలను, ప్రణాళికను వివరించారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ పళని స్వాగత వచనాలతో ప్రారంభమైన ఈ సమావేశం డాక్టర్ కేశవ మూర్తి వందన సమర్పణతో ముగిసింది. జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ గోపాల్, డాక్టర్ శ్రీ ప్రియ, విశ్వవిద్యాలయంలోని వివిధ శాఖ అధ్యక్షులు, డీన్,లు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు




Government of India
Ministry of Human Resource Development
ఉన్నత భారత అభియాన్
UNNAT BHARAT ABHIYAN
Resources for Rural Development
DRAVIDIAN UNIVERSITY
NSS
SERVICE SCHEME



